06ATP27_06ATP27.qxd 07-11-2023 PM 11:03 Page 1



## శిక్షణ కోసం దరఖాస్తులు

రామగిరి, నవంబర్ 7 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని రామగిరి లోస్కిల్ డెవలప్‌మెంట్ కాలేజీలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మేనేజర్ నాగేంద్ర మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉచిత శిక్షణ, భోజన వసతి, సౌకర్యం ఉంటుందన్నారు. శిక్షణలో 5జి నెట్‌వర్క్ కోర్సు, కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ కోర్సు, ఎంఎస్ ఆఫీసు, ట్రాలీ, హార్డ్‌వేర్ తదితర శిక్షణలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆరు నెలలు శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్‌తోపాటు వివిధ ప్రైవేట్ కంపెనీలలో ఉద్యోగాలు కల్పించడం జరుగుతుందన్నారు. దరఖాస్తు చేసుకునే వారు డిగ్రీ, డిప్లమా, బిటెక్ చేసి ఉండాలన్నారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన ప్రకటనలో కోరారు.

## పేరూరులో బాబుషూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ

రామగిరి, నవంబర్ 7 ప్రభాతవార్త



భవిష్యత్తుకు గ్యారెంటీలో పాల్గొన్న టీడీపీ నాయకులు

మండలంలోని పేరూరు, కురుకుండ్ల కాలనీలో మంగళవారం బాబుషూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని టీడీపీ నాయకులు నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి బాబుషూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ క రపత్రాలను అందించారు. చంద్రబాబు పర్యటించిన మిని మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాలపై ప్రజలకు వివరించారు. వైసీపీ ప్రభుత్వంలో ప్రజలకు అన్ని విధాలా అన్యాయం జరుగుతోందన్నారు. నిత్యావసర వస్తువులు ధరలు ఆకాశాన్ని అంటాయని, ఏ వస్తువైనా గత రాష్ట్రాలతో పోల్చితే అధికంగా ఉన్నాయని టీడీపీ నాయకులు ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ సుధాకర్, ప్రధాన కార్యదర్శి మారుతిప్రసాద్, తెలుగు యువత శ్రీధర్‌నాయుడు, ఎస్సీ సెల్ పోతన్న, సుబ్బు, బోయరామాంజినేయులు, శ్రీనివాసులు, బెస్తమల్లికార్జున, మారుతి, నాగరాజు, ఓబుళపతి, దుబ్బార్లపల్లి వెంకటేషులు, రామాంజి, వడ్డే అంజి, చెన్నయ్య, మాదన్నలు పాల్గొన్నారు.

## జనవిజ్ఞాన వేదిక ప్రచారం పోస్టర్ విడుదల

పెనుకొండ, నవంబర్ 7 ప్రభాతవార్త



గోడ పత్రికలను విడుదల చేస్తున్న దృశ్యం

పెనుకొండ పరిటాల శ్రీరాము లు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జోన్ కమిటీ, ఎన్ఎస్ ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం జన విజ్ఞాన వేదిక పో స్టర్‌ను విడుదల చేశారు. జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి హరి మాట్లాడుతూ.. ప్రఖ్యాత శాస్త్రవేత్తలు సివి.రామన్, మేడం క్యూరీ జయంతి సందర్భంగా ఈ నెల 7 నుంచి ఫిబ్రవరి 28 వరకు వివిధ రూపాలలో ప్రజలకు శ్రేయ దృక్పథంతో కూడిన మూఢ నమ్మకాలపై ప్రచారం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ జయప్పా, అధ్యాపకులు ప్రతాప్‌రెడ్డి, రంగ నాయకులు, చెన్నారెడ్డి, యశోధ, రామన్న, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు ప్రజల్లో మన్ననలు తగ్గలేదు

### - మాజీ ఎమ్మెల్యే సుధాకర్



విలేకర్లతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సుధాకర్

అగళి, నవంబర్ 7 ప్రభాతవార్త

పల్లె పర్యటనలో భాగంగా గత మూడు రోజులుగా మాజీ ఎమ్మెల్యే సుధాకర్ అగళి మండలంలో సుడిగా లి పర్యటన చేస్తు న్నారు. వంద్యాడి, కరిదానవల్లి, కొమరేపల్లి తదితర గ్రామాల్లో మాజీ ఎ మ్మెల్యే పర్యటించారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీని గుర్తిస్తున్నారని, కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో మన్ననలు తగ్గలేదని అన్నారు. సిడబ్ల్యూసి మెంబర్, మాజీ మంత్రి రఘువీరారెడ్డి నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలు నేటికీ తలుచుకుంటున్నారని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు, రోడ్లు, విద్యుత్, మంచి నీరు, రేషన్‌కార్డులు, పెన్షన్లు ఇలాంటి వన్నీ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరిగాయని, అభివృద్ధిని, సంక్షేమాన్ని పరుగులు పెట్టించామని అందుకే కాంగ్రెస్ పార్టీకి ఒక్క అవకాశాన్ని ఇవ్వాలని సుధాకర్ కోరారు. మాజీ మంత్రి రఘువీరారెడ్డికి తనకు మరొకసారి ఆశీర్వదించాలని కోరారు. రాబోవు 2024 ఎన్నికల్లో దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపడుతుందని నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగుర వేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు వన్నేశప్ప, రాము, రాజన్న, త్యాగరాజు, రెడ్డి, వన్నేష్, మాజీ సర్పంచ తిప్పేస్వామి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లోకేష్, నరసింహప్ప, సన్నప్ప, నర్సప్ప, వన్నేష్, భీమరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధనల మేరకు వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇంటిస్థలాలు

### -ఆర్డీఓ శ్రీనివాసులు రెడ్డితో చర్చించిన మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ, నవంబర్ 7 ప్రభాతవార్త



ఆర్డీఓ శ్రీనివాసులురెడ్డితో జర్నలిస్టులకు పట్టాల పంపిణీపై చర్చిస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

ఇటీవల జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి తీసుకున్న నిర్ణయం మేరకు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణం గా అర్హతున్న వర్కింగ్ జర్నలిస్టులందరికీ 3 సెంట్ల చొప్పున ఇంటిస్థలాలు మంజూరు చేస్తామని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. జర్నలిస్టుల విజ్ఞాపన మేరకు మంగళవారం ఆయన పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో గుంతకల్లు ఆర్డీఓ శ్రీనివాసులురెడ్డి, తహశీల్దార్ శ్రీధర్‌మూర్తితో జర్నలిస్టుల సమక్షంలో సమావేశమై జర్నలిస్టులకు పట్టాల పంపిణీ సమస్యపై చర్చించారు. జర్నలిస్టులకు పట్టాలు పంపిణీ చేయడానికి కేటాయించిన స్థలం కోర్టు కేసులో ఉన్నందున కేసు పరిష్కారం అయ్యాక వారికి అక్కడే పట్టాలివ్వాలా లేక మరొక ప్రత్యామ్నాయ భూమిలో పట్టాలివ్వాలా అన్న విషయమై ఆర్డీఓ, తహశీల్దార్‌తో చర్చించారు. కోర్టు కేసు కూడా అతిత్వరలోనే పరిష్కారం అవబోతోందని సమాచారం ఉందని మాజీ ఎమ్మెల్యే చెప్పగా అప్పటి వరకు వేచి చూస్తామని మాకు అక్కడే పట్టాలిచ్చి ఇండ్లు మంజూరు చేయాలని జర్నలిస్టులు కోరారు. ఇందుకు సమ్మతించిన మాజీ ఎమ్మెల్యే జర్నలిస్టులు ఎంతమంది ఉన్నారు, వారి అర్హతల గూర్చిన వివరాలు సేకరించాలని అధికారులను కోరారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, ఆర్డీఓ శ్రీనివాసులురెడ్డిలను షాలువాలు కప్పి పూలమాలలతో సన్మానించారు.

## జగన్‌వి ఉత్తర ప్రగల్బాలు

### - రైతులకు చేసింది శూన్యం
### - రూ.2 వేలు ఇచ్చేకి రూ.10 కోట్లు ఖర్చు
### - ధర్మవరం జనసేనాని చిలకం విమర్శ

ధర్మవరం టౌన్, నవంబర్ 7 ప్రభాతవార్త



మాట్లాడుతున్న చిలకం మధుసూధనరెడ్డి

ముఖ్యమంత్రి జగన్‌మోహాన్‌రెడ్డి రైతులకు ఏదేదో చేస్తున్నట్లు చెబుతున్న మాటలు ఉత్తుత్తివేనని, వైసిపి పాలనలో రైతులకు ఒరిగింది ఏమీలేదని ధర్మవరం జనసేనాని చిలకం మధుసూధనరెడ్డి ఎద్దేవా చేశారు. మంగళవారం పుట్టపర్తిలో జరిగిన సభలో ముఖ్యమంత్రి చేసిన ప్రసంగంలో అన్నీ ఉత్తుత్తి మాటలేనని ఆయన విమర్శించారు. రైతులకు రూ. 2వేలుఇచ్చేకి రూ.10కోట్లు ఖర్చుచేశారని ఆయన ఆరోపించారు. రైతు బరోసా పథకం ద్వారా రూ.4వేలు రైతుల ఖాతాలకు జమచేయ నున్నట్లు ప్రకటనల్లో చూసిన రైతులు, కేవలం రూ.2వేలు మాత్రమే తమ ఖాతాల్లో జమకావడంతో ఖంగుతిన్నారని ఆయన విమర్శించారు. రైతులకు ఇదేమి బరోసా కల్పించడమో ఎవరికీ అర్థంకాలేదని ఆయన అన్నారు. గోరంత ఇచ్చి కొండంత చెప్పుకుంటున్నారని ఆయన వాపోయారు. రైతు బరోసా కింద రైతులకు సంవత్సరానికి రూ.13,500 ఇస్తున్నట్లు గొప్పలు చెపుకుంటున్న జగన్, నిజానికి ఆయన ఇస్తున్నది కేవలం రూ.7,500లే నన్నారు. మిగిలిన రూ.6వేలు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న విషయం రైతులకు తెలుసునన్నారు. రూ.2 వేలతో రైతు ఏమి వ్యవసాయం చేస్తాడని, ఎలా బాగుపడతాడని ఆయన ప్రశ్నించారు. గత ప్రభుత్వం ఇస్తున్న వ్యవసాయ పనిముట్లతో పాటు సబ్సిడీతో ఇచ్చే ఇరిగేషన్ పరికరాలు ఎక్కడని ఆయన ప్రశ్నించారు. 90శాతం సబ్సిడీతో ఇచ్చే డ్రిప్ ఇరిగేషన్ పరికరాలతో పాటు స్ప్రింక్లర్స్ ఎవరికి ఇచ్చారని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఇన్‌పుట్ సబ్సిడీని ఇవ్వడం తానే ప్రారంభించానని జగన్‌మోహన్‌రెడ్డి చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. మొట్టమొదట నాటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పంటనష్టపరిహారం ను అమలు చేసిన విషయం అందరికీ తెలుసునన్నారు. పంటను నష్టపోయిన రైతును ఆదుకునేందుకు ఈ పథకాన్ని తీసుకువచ్చినట్లు ఆయన గుర్తుచేశారు. చాలా మంది రైతులకు అందడంలేదన్నది ముఖ్యమంత్రి గమనించాలన్నారు. సంక్షేమ పథకాలను తెచ్చినది అప్పటి ముఖ్యమంత్రి ఎన్‌టి రామారావేనని గుర్తుంచుకోవాలన్నారు. ఉచిత విద్యుత్తు ఇచ్చిన ఘనత వైఎస్ రాజశేఖరరెడ్డికే దక్కుతుందని, ఆ పథకాన్ని అందరు ముఖ్యమంత్రులు కొనసాగించినట్లు గమనించాలన్నారు. గత ప్రభుత్వాలు అమలు చేసిన పథకాలన్నీ తానే ప్రవేశపెటినట్లు జగన్ చెప్పుకోవడం విడ్డూరమన్నారు. కాగా రైతులను బిక్షగాళ్లను చేసిన ఘనత మాత్రం జగన్‌కే దక్కుతుందని ఆయన విమర్శల వర్షం కురిపించారు. ఇక జగన్ చేసేదేమీలేదని, పవన్ కళ్యాణ్ చేసిన గొప్ప నిర్ణయంతో ప్రతిపక్షాలు ఏకమయ్యాయని, వైసిపి ప్రభుత్వాన్ని ఇంటికి పంపడం తథ్యమని ఆయన స్పష్టం చేశారు. వచ్చేది జనసేన-టిడిపి ప్రభుత్వమేనని ఆయన ధీమాగా చెప్పారు. రాష్ట్ర అభివృద్ధితో పాటు అన్ని వర్గాల ప్రజలను ఎలా ఆదుకోవాలో చేసి చూపిస్తామని ఆయన స్పష్టం చేశారు.

## సీఎం జిల్లాకు రావడంతో ఏమి ఓరిగింది..?

### - జగన్ పర్యటనపై పరిటాల శ్రీరామ్ సెటైర్లు ?

ధర్మవరం,నవంబర్ 7,ప్రభాతవార్త:



ప్రజలతో మాట్లాడుతున్న పరిటాల శ్రీరామ్

ముఖ్య మంత్రి జగన్‌మోహాన్‌రెడ్డి జిల్లాకు రావడంతో ఏమి ఒరిగిందని ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ ప్రశ్నించారు. బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఆయన ధర్మవరం రూరల్ మండలం మల్కాపేరం, నాగులూరు గ్రామాల్లో పర్యటించారు. స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలసి ఇంటింటికి వెళ్లి టిడిపి మ్యానిఫెస్టోకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. మ్యానిఫెస్టోలో ఉన్న ఆరు పథకాల గురించి ప్రతి ఇంటి వద్ద వివరించారు. ఏ ఇంట్లో ఎంత మంది లబ్దిదారులు ఉన్నారు ఎంత ప్రయోజనం జరుగుతున్నది వివరించారు. ముఖ్యంగా రైతన్నకు పెట్టుబడి సాయం కింద ఒక సంవత్సరానికి 20 వేల రూపాయలు అందిస్తామని ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ హామి ఇచ్చారు. టిడిపి అధికారంలో ఉన్న సమయంలో వచ్చిన లబ్ధి కంటే రానున్న రోజుల్లో మరింత ఎక్కువగా సహాయం అందించే పథకాలు ఈ మ్యానిఫెస్టోలో ఉన్నాయని అయన చేప్పారు. మహిళలు, నిరుద్యోగులు, బీసీలకు మేలు చేకూర్చే విధంగా మ్యానిఫెస్టో రూపొందిచబడిందని శ్రీరామ్ గ్రామస్తులకు వివరించారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యల గురించి స్థానికులు శ్రీరామ్ దృష్టికి తీసుకొచ్చారు. తమ సమస్యల గురించి అధికార పార్టీ నేతల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందని వారు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లాలో పంటలు నష్టపోయిన రైతులు తీవ్ర కష్టాల్లో ఉన్నారన్నారు. ముఖ్యంగా వేరుశెనగ పంట సాగు చేసిన రైతులకు కనీసం పెట్టుబడి కూడా రాలేదని చాలా మంది పంటను మధ్యలోనే తొలగించుకుంటున్నారన్నారు. మరికొందరు పంటలు కూడా వేయలేని పరిస్థితిలో ఉన్నారు. తీవ్ర వర్షాభావ పరిస్థతులతో జిల్లా అంతట కరువు పరిస్థితులు అమ్ముకున్నాయని ఇలాంటి పరిస్థితులలో సీఎం జగన్ జిల్లాకు రావడం పట్ల రైతులు ఎన్నో ఆశలు పుట్టుకున్నారన్నారు. కానీ ఆయన వచ్చి రైతులకు చేసింది ఏమి లేదని విమర్శించారు. ప్రతి పక్షాలను తిట్టడం తాను బటన్ నొక్కి నిధులు విడుదల చేస్తున్నాని అరిగిపోయిన రికార్డు వేసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు గతంలో ఎప్పుడూ చూడని విధంగా కరువు పరిస్థితులు ఎదుర్కొంటున్న నేపధ్యంలో వారికి ఊరట కలిగించే విధంగా ఒక ప్రకటన చేయకపోవడం బాధాకరం అన్నారు. రైతులకు సంబంధించిన కార్యక్రమం కోసం జిల్లాకు వచ్చి రైతుల పరిస్థితి గురించి మాట్లాడకపోవడం జగన్ నైజానికి నిదర్శనంగా కనిపించిదన్నారు. జగన్ ప్రతి పక్షాలపై విమర్శలు చేయడానికి పుట్టపర్తికి వచ్చినట్లుందని హేళన చేశారు. పైగా రైతు సమస్యలను విన్నవించేందుకు ప్రతి పక్షాలు ప్రయత్నిస్తే వారిని ఎక్కడికక్కడ అరెస్టులు చేసి నిర్బందించారన్నారు. ఇలాంటి దారుణమైన ప్రభుత్వంపై రైతులే కాకుండా అన్ని వర్గాల వారు ఆగ్రహంగా ఉన్నారని వచ్చే ఎన్నికల్లో కచ్చితంగా వారికి బుద్ధి చెప్తారన్నారు.



కరపత్రాలు అందజేస్తున్న పరిటాల శ్రీరామ్

## ప్రిన్సిపాల్ సస్పెన్షన్

గుత్తి, నవంబర్ 7 ప్రభాతవార్త

గుత్తి పట్టణంలోని బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సంజిత్‌నాయక్‌ను సస్పెండ్ చేస్తున్నట్లు రాష్ట్ర విద్యాశాఖ అధికారులు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రిన్సిపల్ అధ్యాపకులతో పాటు విద్యార్థుల పట్ల వేధింపులకు పాల్పడుతున్న అభియోగాలపై గత పది రోజులుగా విద్యార్థి సంఘాలు ఆందోళన చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో త్రిసభ్య కమిటీ చేపట్టిన విచారణ అనంతరం అందిన నివేదిక మేరకు అతన్ని సస్పెండ్ చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ అయ్యాయి.

## మేలెవరు చేస్తారో..మోసమెవరు చేస్తారో ఇప్పటికైనా గుర్తించండి..!

### -2019 ఎన్నికలకు 3 నెలల ముందు పట్టాల పేరుతో చిత్తు కాగితాలిస్తే టీడీపీకు ఓట్లేశారు-2008లో భూమి కొంటే కోర్టు కేసు కారణంగా పట్టాలివ్వడానికి 15 సంవత్సరాలు పట్టింది-ఉరవకొండలో పేదలకు ఇంటి పట్టాల పంపిణీ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ, నవంబర్ 7 ప్రభాతవార్త



లబ్దిదారులకు ఇంటిపట్టాలు పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

ఇచ్చిన మాటకు కట్టుబడి మేలెవరు చేస్తారో..మాయం మాటలు చెప్పి ఓట్ల కోసం మోసమెవరు చేస్తారో ప్రజలు ఇప్పటికైనా గుర్తించాలని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. కోర్టు కేసు పరిష్కారమైన పట్టణంలోని కొలిమి లేఅవుట్ సర్వే నంబర్ 589/5లో 202 మంది లబ్దిదారులకు ఇంటి పట్టాల పంపిణీ కార్యక్రమం మంగళవారం పట్టణంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో తహశీల్దార్ జి.శ్రీధర్‌మూర్తి ఆధ్వర్యంలో ఎంపీడీఓ యం.డి.అమృత్‌రాజ్ అధ్యక్షతన జరుగగా మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి ముఖ్య అతిధిగా హాజరై అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి లబ్దిదారులకు పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ 2008లో దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి పట్టణంలో పేదలందరికీ ఇంటిస్థలాలు ఇవ్వాలని 86 ఎకరాల భూమికొన్నారని ఆపై వివిధ రాజకీయ కారణాలతో ఇంటిపట్టాల పంపిణీ జరుగకపోగా తాను పేదలను కలుపుకొని వివిధ రూపాల్లో అవిశ్రాంత పోరాటం చేయడం జరిగిందన్నారు. నాడు ప్రతిపక్ష నేతగావున్న వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డిను ఉరవకొండకు తీసుకొచ్చి బహిరంగ సభ ద్వారా పట్టాలు పంపిణీ చేయకుంటే తామే చేస్తామని టీడీపీ ప్రభుత్వానికి అల్టిమేటం ఇప్పించడం జరిగిందన్నారు. దీంతో 2019 ఎన్నికలు 3 నెలలకు ముందు హడావుడిగా ఒక్కో పట్టాలో 14 సర్వే నంబర్లువేసి పట్టాలంటూ పంపిణీ చేసి ప్రజలను మభ్యపెట్టి ఓట్లు వేయించుకొని పయ్యావుల కేశవ్ ఎమ్మెల్యే అయ్యారన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకం కింద నాడు వైఎస్సార్ కొనగోలు చేసిన 86 ఎకరాలకు తోడు మరో 15 ఎకరాలు సీయం వై.ఎస్.జగన్ భూమి కొనగోలు చేసి 2,500 మందికి పట్టాలిచి ఇండ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. అయితే కోర్టు కేసు కారణంగా 560 మందికి నాడు పట్టాలివ్వలేకపోయామని ఇప్పుడు కేసు పరిష్కారం అయినందున వారందరికీ పట్టాలిచ్చి ఇండ్లు ఇస్తున్నామన్నారు. టీడీపీ ప్రభుత్వంలో ఒక్క సెంటు భూమి కూడా కొనగోలు చేయలేదని ప్రజల గుర్తించి ఇప్పటికైనా నిజాయితీగా ఎన్నికల్లో ఓట్లు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మీనుగ లలిత, ఎంపీపీ చందా చంద్రమ్మ, జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ, మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ బోయ సుశీలమ్మ, వైస్ ఎంపీపీ యం.నరసింహులు, ఉప సర్పంచ్ జి.వన్నప్ప, హౌసింగ్ డీఈఈ హనుమప్ప, టౌన్ బ్యాంకు, పీఏసీఎస్ అధ్యక్షులు సాదు కుళ్లాయిస్వామి, వడ్ల షేక్షావలి, ఎంబీసీ, కురుబ కార్పొరే షన్ల డైరెక్టర్లు జోగి వెంకటేష్, కె.గోవిందు, మండల కో ఆప్షన్ సభ్యుడు పామిడి సలీమ్, పార్టీ పట్టణ, రూరల్ అధ్యక్షులు ఏ.సి.ఎర్రిస్వామి, బోయ సుంకన్న, మండల సమన్వయకర్త మూలగిరిపల్లి ఓబన్న, పంచాయతీరాజ్, బీసీ విభాగం జిల్లా అధ్యక్షులు యం.బసవరాజు, సి.పి.వీరన్న, జేసీఎస్ అధ్యక్షులు బి.ఆసీఫ్, మాజీ జెడ్పీటీసీ ఎస్.తిప్పయ్య, జి.కె.సుబ్బలక్ష్మమ్మ, ఎంటీసీలు, వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

## ముఖ్య మంత్రి సభకు తరలి వెళ్ళిన అమరాపురం వైకాపా నాయకులు

అమరాపురం,నవంబర్ 7,ప్రభాతవార్త:



సభకు తరలి వెళ్లిన నాయకుల దృశ్యం

మండలం నుండి వైకాపా నాయకులు ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి పుట్ట పర్తికి విచ్చేస్తున్న సందర్భంగా మంగళవారం తరలి వెళ్ళారు. ఈ సంద ర్భంగా వైకాపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అమరాపురం సర్పంచ్ వాగేష్ తరలి వెళ్ళారు. అదేవిధంగా అమరాపురం జడ్పిటిసి స్వారక్క నరసింహమూర్తి, ఎంపిపి ఈరన్న, మండల వైకాపా కన్వీనర్ త్రిలోక్‌నాథ్, వైస్ ఎంపిపి కృష్ణమూర్తి, రంజిత్ కుమార్, మండల జెసిఎస్ కన్వీనర్ శ్రీనివాసరెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ మంజునాథ్, సీనియర్ నాయకులు ప్రసాద్, సచివాలయ కన్వీనర్ రంగనాథ్, రాజు తదితరులు తరలి వెళ్లారు. ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పుట్టపర్తి జిల్లాకు విచ్చేసి రైతులకు రైతు భరోసా డబ్బులను రైతుల వారి ఖాతాలోకి జమ చేయు కార్యక్రమానికి బటన్ నొక్కి ప్రారంభించడం జరిగింది. ప్రతి గ్రామం నుండి ప్రత్యేక వాహనాల్లో నాయకులు, రైతులు సభకు తరలి వెళ్లారు.

## మాదిగ విశ్వరూప మహాసభను జయప్రదం చేయండి

### - మండల ఎమ్మార్పిఎస్ అధ్యక్షుడు నరసింహమూర్తి

గుడిబండ, నవంబర్ 7 ప్రభాతవార్త



నరసింహమూర్తి

హైదరాబాద్‌లో ఈ నెల 11వ తేదిన జరిగే మాదిగ ఉపకులాల విశ్వరూప మహా సభను జయప్రదం చేయాలని గుడిబండ మండలం ఎమ్మార్పిఎస్ అధ్యక్షులు నరసింహమూర్తి దళితులను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మ ఆదిగల హక్కుల పోరాటం కోసం కృషి చేస్తున్న మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించే మాదిగ ఉ పకులాల విశ్వరూపం మహా సభను జయర్పదం చేయాలని కోరారు. ఈ క్రమంలో హైదరాబాద్ మహా సభకు తరలి వెళ్లే విషయంపై ఈ నెల 9న గుడిబండ మండల కేంద్రంలో శ్రీ లక్ష్మీదేవాలయ ప్రాంగణంలో చర్చా వేదిక నిర్వహిస్తున్నామని కావున దళిత నాయకులు పాల్గొని సలహాలు, సూచనలు ఇవ్వాల్సిందిగా ఆయన తెలిపారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలి

విడపనకల్లు, నవంబర్ 7 ప్రభాతవార్త



కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

సీజనల్ వ్యాధులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి వుండాలని ఉరవకొండ మలేరియా సబ్ యూనిట్ అధికారి బత్తుల కోదండరామిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం సీజనల్‌వ్యాధుల పట్ల అవగాహన శిబిరాన్ని నిర్వహించారు. ఇందులో చికెన్‌గున్యా, డెంగ్యూ, మలేరియా, ఫైలేరియా ఇతర కీలక జనిత వ్యాధుల నియంత్రణ తదితర విషయాలపై చర్చించారు. విష జ్వరాలు ప్రబలకుండా ప్రజలు అప్రమత్తంగా వుండేలా అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్య క్రమంలో డాక్టర్లు రాజేంద్ర, శ్రీధర్, సూపర్‌వైజర్ కంబయ్య, మునెమ్మ, సిహెచ్ఓ ప్రమీలదేవి, ల్యాబ్ టెక్నీషియన్ నూర్‌బాషా, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నాయకుల అక్రమ అరెస్టులు దారుణం

### - మండల తెలుగుదేశం పార్టీ నాయకులు

అమరాపురం,నవంబర్ 7,ప్రభాతవార్త:

రైతుల సమస్యలను తెలుసుకోవడానికి వచ్చిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర స్థాయి బృందాన్ని పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం దారుణమని అమరాపురం మండల కన్వీనర్ గణేష్, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు జయకుమార్, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి గౌడనకుంట జయరామ్, తెలుగు యువత ఉపాధ్యక్షుడు రఘు, టిఎన్టియుసి ఉపాధ్యక్షుడు రామచంద్రలు ఆరోపించారు. మడకశిర నియోజకవర్గ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో విచ్చేసిన రాష్ట్ర స్థాయి నాయకులు మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు, పల్లే రఘునాథరెడ్డి, సత్య సాయి జిల్లా టిడిపి అధ్యక్షులు పార్థసారథిలను అరెస్టు చేసి పెనుకొండలో ఉంచడం అక్రమమన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా రైతుల కష్టసుకాలను తెలుసుకోని అనా వృష్టి కారణంగా పంట నష్టపోయిన రైతులను పరామర్శించి వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకోళ్లడం ప్రధాన ప్రతి పక్షంగా టిడిపి నాయకుల కర్తవ్యం అన్నారు. అయితే ప్రతి పక్షం ప్రజా సమస్యల పట్ల స్పందిస్తే అరెస్టు చేయడం ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి అలవాటుగా మారిందని దీన్ని ప్రజలు కూడా క్షమించరన్నారు. మడకశిర నియోజకవర్గం వ్యాప్తంగా మడకశిర మండలం పరిధిలోని కోడిగానీపల్లి గ్రామంలో వర్షాలు లేక ఎండిన వేరుశెనగ పంటను పరిశీలించడానికి నిన్నటి రోజు టిడిపి కరువు బృందం పర్యటన ముగించుకోని వెళ్ళె జమయంలో పోలీసులు అక్రమంగా అడ్డుకున్న సందర్భంగా వర్షం కూడా లెక్క చేయకుండా దాదాపు 5 గంటల సేపు రోడ్డుపై నిరసన తెలిపారు. అనంతరం పోలీసులు తెదేపా నాయకులను అర్ధరాత్రి సమయంలో అరెస్టు చేసి పెనుగోండలో నిర్బంధించారని ఇది ప్రజాస్వామ్యానికి ముప్పన్నారు.

## గుత్తిలో విద్యుత్‌లోక్‌అదాలత్

గుత్తి, నవంబర్ 7 ప్రభాతవార్త



విద్యుత్ లోక్‌అదాలత్ నిర్వహిస్తున్న దృశ్యం

గుత్తిలోని ట్రాన్స్‌కో ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ కార్యాలయం ప్రాంగణంలో సోమవారం విద్యుత్ లోక్‌అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రీనివాసాంజనేయ మూర్తి, సభ్యులు రామ్మోహన్, అంజనీ కుమార్, ఈశ్వరమ్మలు వినియోగదారులతో ఫిర్యాదులు స్వీకరించారు. గుత్తి, గుంతకల్లు, తాడిపత్రి సబ్‌డివిజన్‌కు చెందిన వినియోగదారులు పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడమే తమ లక్ష్యమని సమస్యలు పరిష్కరిస్తామని కమిటీ పేర్కొంది. ఈ కార్య క్రమంలో ఎఇ రాజశేఖర్, ఎడిఇలు, ఇఇలు పాల్గొన్నారు.

## బిల్లులు చెల్లించాలని వాటర్‌ట్యాంకర్ల నిర్వాహకుల నిరసన

గుత్తి, నవంబర్ 7 ప్రభాతవార్త



ట్యాంకర్ల యజమానులతో కమీషనర్ మాట్లాడుతున్న దృశ్యం

గుత్తి మున్సిపల్ పరిధిలో ప్రజల సౌకర్యార్థం తాము ట్యాంకర్లతో నీరు సరఫరా చేస్తున్నప్పటికి అధికారులు బిల్లులు చెల్లి ంపులో నిర క్ష్యం వహిస్తు న్నారని ట్యాంకర్ల యజమానులు నిరసన వ్యక్తం చేశారు. మంగళవారం కమీషనర్ చాంబర్ వద్ద వారు నిరసన చేపట్టారు. గత 13 నెలలుగా దాదాపు 50 లక్షల రూపాయల మేర బకాయిలు వున్నాయన్నారు. ట్యాంకర్ల నిర్వహణ కష్టతరమవుతోందని అధికారులు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. స్పందించిన కమీషనర్ శ్రీనివాసులు వారితో చర్చలు జరిపారు. తాను కమీషనర్‌గా బాధ్యతలు చేపట్టిన వెంటనే 40 లక్షల రూపాయల బకాయిలు చెల్లించామని గుర్తు చేశారు. ఉన్నతాధికారులతో చర్చించి బిల్లులు చెల్లిస్తామని ఆయన హామి ఇచ్చారు.

## నిర్ణీత వ్యవధిలోపు సర్వే పూర్తి చేయాలి

గుత్తి, నవంబర్ 7 ప్రభాతవార్త



అధికారులు మాట్లాడుతున్న దృశ్యం

ప్రభుత్వం నిర్దేశించిన మేరకు కాలపరిమితిలోగా జగనన్న శాశ్వతభూహక్కు, భూ రక్ష పథకం మేరకు సర్వే పూర్తి చేయాలని రీ సర్వే స్పెషల్ అధికారి సుబ్బారావు ఆదేశించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సోమవారం అడిషనల్ జెడి ప్రభాకర్, ఆర్‌డి మూర్తి, టిపిసి సువర్ణ పర్యవేక్షణలో రెవెన్యూ, పంచాయతీరాజ్, మున్సిపల్‌శాఖ సంబంధిత కార్యదర్శులు సర్వేయర్లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. నిర్దేశించిన మేరకు కృషి చేయాలని వారు సూచించారు. ఈ సమావేశంలో కమీషనర్ శ్రీనివాసులు, టిపిఎస్ మహబూబ్‌జాన్, మేనేజర్ మురళీధర్, ఆర్ఓ వెంకటరెడ్డి, షెక్షావలి, రామాంజినేయులు, ఇమాంహుసేన్, చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## 15న విజయవాడలో జరిగే ప్రజా రక్షణ భేరిను జయప్రదం చేయండి

### -స్కూటర్ యాత్రలో సీపీఎం, అనుబంధ సంఘాల నాయకులు

ఉరవకొండ, నవంబర్ 7 ప్రభాతవార్త



క్లాక్‌టవర్ కూడళిలో స్కూటర్ యాత్రలో భాగంగా ప్రజలనుద్దేశించి మాట్లాడుతున్న రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి

లౌకికవాదం, ప్రజాస్వామ్య పరిరక్షణ, అసమానతలులేని అభివృద్ధి కోసం సీపీఎం ఆధ్వర్యంలో ఈనెల 15న విజయవాడలో జరిగే ప్రజా రక్షణ భేరి బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఎం అనుబంధ ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు నాగేంద్ర, వ్య.కా.సం జిల్లా నాయకులు క్రిష్ణమూర్తి, జిల్లా కార్యవర్గ సభ్యులు బాల రంగయ్య, శ్రీనివాసులు, రంగారెడ్డి, మండల కార్యదర్శి మధుసూదన్, రైతు సంఘం నాయకులు జ్ఞానమూర్తి, మురళి, వీరాంజినేయులు, వజ్రకరూరు మండల కార్యదర్శి విరుపాక్షి పిలుపునిచ్చారు. అనంతపురం జిల్లా వెనుకబాటుతనం, సమస్యల పరిష్కారానికి కదులుదాం అంటూ ఈనెల 6 తేదీ నుంచి 9 వరకు నిర్వహిస్తున్న స్కూటర్ యాత్ర మంగళవారం వజ్రకరూరు మీదుగా ఉరవకొండకు చేరింది. ఈ సందర్భంగా స్థానిక క్లాక్‌టవర్ కూడళిలో జరిగిన బహిరంగ సభలో వారు మాట్లాడారు. రాష్ట్రాన్ని విడగొట్టి పదేళ్ళు పూర్తి కావస్తోందని నాడు అరచేతిలో స్వర్గం చూపించారన్నారు. విభజన చట్టంలోని ప్రత్యేక హోదా, పోలవరం జాతీయ ప్రాజెక్టు, కడప ఉక్కు కర్మాగారం, రామాయపట్నం పోర్టు, రాజధాని నిర్మాణం, రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ, కేంద్ర విద్యాసంస్థల ఏర్పాటు, రైల్వే జోన్ వంటి హామీలు ఏ ఒక్కటీ అమలు కాలేదన్నారు. రాష్ట్రాన్ని నిలువునా మోసం చేసిన బీజేపీ అంతటితో ఆగకుండా మన రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి గుండెకాయ లాంటి విశాఖ ఉక్కును తెగనమ్మడానికి తయారైందని మండిపడ్డారు. బీజేపీ పాలనలో దేశం మొత్తం అస్థవ్యస్తమైందని ప్రజల మధ్య విద్వేషాలు రాజేసోందని ఆరోపించారు. ఇలాంటి పరిస్థితుల్లో గళముప్పాలన్న ఉద్దేశంతోనే ప్రజా రక్షణ భేరిను చేపట్టడం జరిగిందని ప్రజలు పెద్దఎత్తున తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి సిద్దార్థ పాల్గొన్నారు.

## టిప్పర్లను అడ్డుకున్న గ్రామస్తులు

-పంటలు పాడవుతుండడంతో గ్రామస్తుల ఆగ్రహం



టిప్పర్లను అడ్డుకుంటున్న గ్రామస్తులు

**పుట్లూరు, నవంబర్ 7 ప్రభాతవార్త**

నూతన రోడ్డు నిర్మాణం పనుల్లో భాగంగా మండల కేంద్రం సమీపంలోని ప్రభుత్వ భూముల నుండి భారీ టిప్పర్ల ద్వారా రేయిపగలు మట్టిని రవాణా చేస్తుండడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్య క్తం చేశారు. గత 15 రోజులుగా ఈ ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో రోడ్లన్నీ పాడైపోవడంతో పాటు రోడ్లపై వున ్న దూళి పంటలపై పూర్తిగా నిండి పంటల దిగుబడి పూర్తిగా తగ్గిపోయిందని అసలే వర్షాలు లేక ఇబ్బందులు పడుతుంటే మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా రైతుల పరిస్థితి తయారైంది. మట్టి రవాణా విషయంలో అడ్డు అదుపు లేకుండా పోతోందని పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్లపై నీళ్ల కూడా పట్టకుండా అధిక లోడుతో మట్టిని తోలుతున్నా అధికారులు ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. ఇలాగే పునరావృతమైతే మట్టి రవాణాను అడ్డుకుంటామని గ్రామస్తులు పేర్కొన్నారు.

## 11న ఛలో హైదరాబాద్ పోస్టర్లు విడుదల



పోస్టర్లు విడుదల చేస్తున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

**యాడికి, నవంబర్ 7 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీచెన్నకేశస్వామి ఆలయం ఆవరణలో మంగళవారం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో 11న ఛలో హైదరాబాద్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా అనంతపురం డివిజనల్ ఎస్‌సి, ఎస్‌టి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు పెద్దపుల్లయ ్య, నరసింహులు మాట్లాడుతూ మందకృష్ణ గత 29 సంవత్సరాల నుండి మాదిగ ఉపకులాల కోసం ఏబిసిడి వర్గీకరణ చేయాలని పోరాటం చేస్తున్నారని ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్రం అలంపూర్ నుండి హైదరాబాద్ వరకు పాదయాత్ర చేస్తున్నారని పాదయాత్ర ముగింపు సికింద్రాబాద్ పెరేడ్ మైదానంలో జరిగే విశ్వరూప మహాసభకు మండలంలోని మాదిగలు భారీగా తరలివచ్చి జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో శివ, నరసిం హులు, సూర్యుడు, కుళ్లాయప్ప, ఆదినారాయణ, రామాంజినేయులు, లక్ష్మినారా యణ, వాసు, నారాయణ, నాగన్న, కొలిమిగుండ్ల, యాడికి మండలాల మాదిగలు పాల్గొన్నారు.

## మరమ్మతు పనులను పరిశీలించిన ఫయాజ్‌బాష

**తాడిపత్రిఅర్బన్, నవంబర్ 7 ప్రభాతవార్త**



పనులను పరిశీలిస్తున్న ఫయాజ్‌బాష

పట్టణంలోని జామియా మసీదు పక్కన మురుగునీటిని తొలగించే అండర్ డ్రైనేజి పైపులైన్ మరమ్మతుపనులను మంగళవారం వైసిపి నాయకులు, ఫయాజ్‌బాష ట్రస్ట్ చైర్మన్ హీరాపురం ఫయాజ్‌బాష పరిశీలించారు. పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని ఆయన సిబ్బందికి సూచించారు.

## పలు వేడుకల్లో పాల్గొన్న రమేష్‌రెడ్డి



నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలుపుతున్న రమేష్‌రెడ్డి

**తాడిపత్రిఅర్బన్, నవంబర్ 7 ప్రభాతవార్త**

పట్టణంలోని ఓగేటి రంగన్న ఫంక్షన్‌హాల్‌లో మంగళవారం జరిగిన వలిమా వేడుకకు వైసిపి రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియచేశారు. అదే విధంగా పట్టణంలో జరిగిన గ్యార్మీ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వివాహానికి హాజరైన ఫయాజ్‌బాష



నూతన వధూవరులతో ఫయాజ్‌బాష

**తాడిపత్రిఅర్బన్, నవంబర్ 7 ప్రభాతవార్త**

తాడిపత్రి పట్టణంలోని ఓగేటి రంగన్న ఫంక్షన్‌హాల్‌లో మంగళవారం జరిగిన వివాహానికి వైసిపి నాయకులు, ఫయాజ్‌బాష ట్రస్ట్ చైర్మన్ హీరాపురం ఫయాజ్‌బాష ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వివాహ రిసెప్షన్ వేడుకకు హాజరైన కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి



నూతన వధూవరులతో కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి

**తాడిపత్రిఅర్బన్, నవంబర్ 7 ప్రభాతవార్త**

పట్టణంలోని పల్లవి ఫంక్షన్‌హాల్‌లో మంగళవారం జరిగిన వివాహ రిసెప్షన్ (వలిమా) వేడుకకు యువనాయకులు కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో ఆయనతో పాటు పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజాభిప్రాయసేకరణలో ప్రజామోదం..!

- చందనలో గనుల తవ్వకాలపై ప్రజాభిప్రాయ సేకరణ
- గ్రామస్థులు, పర్యావరణహితుల ఆమోదం



ప్రజాభిప్రాయసేకరణకు హాజరైన గ్రామస్థులు,పర్యావరణ ప్రతినిధులు

**తాడిపత్రి,నవంబరు7,ప్రభాతవార్త**

ఖనిజాభివృద్ధి నిధులతో పాటు స్థానిక సంస్థల బలోపేతానికి ఉపయోగపడే గనుల తవ్వకాలకు తమకు ఎలాంటి అభ్యంతరాలు లేవని పలువురు గ్రామస్థులు, పర్యావరణ ప్రతినిధులు పేర్కొన్నారు. యాడికి మండలం చందన గ్రామ సమీపంలోని సర్వే నం.728లో డోలమైట్ ఖనిజ తవ్వకాలకు మెస్సర్స్ న్యూ శ్రీ వెంకటేశ్వర మినరల్స్ వారు చేసుకున్న దరఖాస్తులో భాగంగా కాలుష్యనియంత్రణ మండలి అధికారులు మంగళవారం ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. చందనలోని రామప్పగుడి సమీపంలో ఆర్డీవో శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ బహిరంగ సభలో పలువురు గ్రామస్థులు, అధికారులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. పంచాయతీ అభివృద్ధికి సహకరిస్తూ కాలుష్యకారకాలను తగ్గిస్తూ గనుల తవ్వకాలను నిర్వహించుకుంటే తమకెలాంటి అభ్యంతరాలు ఉండవని గ్రామస్థులు పేర్కొన్నారు. కొన్ని గనుల కారణంగా రహదారులు దెబ్బతింటున్నాయని, వాటి నిర్వహణపై దృష్టిసారించాలని కొందరు గ్రామస్థులు అధికారులను కోరారు. సర్వే నంబరు 728లో ఇప్పటికే సాగుతున్న గనుల తవ్వకాలతో పంచాయతీ ఆదాయం పెరుగుతున్నా పర్యావరణం, అభివృద్ధి కూడా అదే స్థాయిలో పెరిగితే మరింత బాగుంటుందని కొందరు అభిప్రాయపడ్డారు. పంచాయతీ సర్పంచి నారాయణమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు రాగుల పార్వతి, కొందరు గ్రామపెద్దలు మెస్సర్స్ న్యూ శ్రీ వెంకటేశ్వర మినరల్స్ వారికి నిబంధనలకు లోబడి అనుమతివ్వడానికి ఎలాంటి అభ్యంతరం లేదనే నిరభ్యంతర పత్రాన్ని ఆర్డీవోకు రాతపూర్వకంగా అందజేశారు. సర్వే నం.728లో తమకు కేటాయించిన పరిధిలోని 16.707 హెక్టార్లలో సాలీనా సంవత్సరానికి 8.41 లక్షల టన్నుల డోలమైట్ ఖనిజాన్ని నిబంధనలకు లోబడి తవ్వుకోవడానికి ప్రభుత్వ అనుమతి కోరినట్లు యజమాని చిరంజీవి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి ఈఈ కిశోర్, ఇన్‌ఛార్జి తహసీల్దార్ బాలమ్మ, ఆర్ఐ ఆనందబాబు ఆచారి, వీఆర్వో నరసింహరాజు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూముల్లోని మట్టిని ప్రైవేటు సంస్థలకు తరలించడం సరికాదు

**పుట్లూరు, నవంబర్ 7 ప్రభాతవార్త**



మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

మండలంలోని ప్రభుత్వం భూముల్లోని మట్టిని ప్రైవేటు సంస్థలకు వ్యక్తులకు తరలించడం సరికాదని దీనిని సిపిఎం పార్టీ వ్యతిరేకిస్తోందని సిపిఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ భూముల్లోని మట్టిని ప్రైవేటు సంస్థలు వ్యక్తులకు ఏ సర్వే నెంబర్లలోని ఎన్ని ఎకరాలు అనుమతులు ఇచ్చారో మండల ప్రజలకు తెలియచేయాలని రెవెన్యూ అధికారులను కోరుతున్నామన్నారు. గత రెండు నెలలుగా మండలం నుండి పెద్దఎత్తున టిప్పర్లతో జెసిబిలతో మట్టిని తరలిస్తుండగా మండల కేంద్రంలో నివాసం వుంటున్న ప్రజలు దుమ్మూ, దూళికి గురై అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. అదేవిధంగా రోడ్లన్నీ గుంతలమయమవుతున్నాయన్నారు. అంతేకాకుండా దూళి వల్ల రహదారి పక్కన సాగుచేసిన పంట పొలాలు సైతం దెబ్బతింటున్నాయన్నారు. ఇప్పటికైనా అధికారులు ఏ సర్వేనెంబర్లలో ఎన్ని ఎకరాల్లో ఏఏ వాహనాలకు అనుమతులు ఇచ్చారో బహిరంగంగా తెలియచేయాలని లేనిపక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దశల వారిగా ఆందోళన కార్య క్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం.కృష్ణమూర్తి, మండల కార్యదర్శి సూరి, మండల సహాయ కార్యదర్శి వెంకటచౌదరి, మండల నాయకులు పెద్దయ్య, భాస్కర్‌రెడ్డి, నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకకు హాజరైన జనసేన పార్టీ ఇన్‌చార్జ్



నూతన వధూవరులతో కదిరి శ్రీకాంత్‌రెడ్డి

**తాడిపత్రిఅర్బన్, నవంబర్ 7 ప్రభాతవార్త**

తాడిపత్రి పట్టణంలోని పల్లవి ఫంక్షన్‌హాల్‌లో మంగళవారం జరిగిన హాజీవలి కుమారుడు షబ్బీర్‌బాష వివాహ (వలిమా) వేడుకకు జనసేన పార్టీ తాడిపత్రి నియోజకవర్గం ఇన్‌చార్జ్ కదిరి శ్రీకాంత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియచేశారు.

## 15 మంది రైతుల కేబుల్‌వైర్ చోరీ

**పుట్లూరు, నవంబర్ 7 ప్రభాతవార్త**



సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ

మండలంలోని సంజీవపురం గ్రామానికి చెందిన దాదాపు 15 మంది రైతులకు చెందిన విద్యుత్ మోటర్ల కేబుల్‌వైర్లను గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేశారు. మండలంలోని గ్రామాల్లో ఇటీవల కాలంలో కేబుల్‌వైర్ చోరీలు అధికమయ్యాయి. దీంతో రైతులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. కేబుల్‌వైర్ల చోరీలను నియంత్రించాలని రైతులు పేర్కొంటున్నారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ దిలీప్‌కుమార్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. కేబుల్‌వైర్ల చోరీ వల్ల జరిగిన నష్టాన్ని ఆయన రైతులను అడిగి తెలుసుకున్నారు. కేబుల్‌వైర్ల చోరీపై ఎస్ఐ దర్యాప్తు చేపట్టారు.

## నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయండి

**పుట్లూరు, నవంబర్ 7 ప్రభాతవార్త**

మండలంలోని అరకటవేముల గ్రామంలో నిర్మాణంలో వున్న గ్రామ సచివాలయం భవనం పనులను మంగళవారం ఎంపిడిఓ యోగానందరెడ్డి, మండల ఇంజనీర్ యల్లమనాయుడు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు సచివాలయ వ్యవస్థను తీసుకరావడం జరిగిందన్నారు. ఇందు కోసం నూతనంగా భవనాలను నిర్మించడం జరుగుతోందన్నారు. ఆయా పనులను నాణ్యతగా త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ కార్య క్రమంలో ఎపిఓ చెన్నకేశవులస్వామి, సిబ్బంది పాల్గొన్నారు.



గ్రామ సచివాలయం భవనాన్ని పరిశీలిస్తున్న ఎంపిడిఓ

## కదిరి - రాయచోటీ రోడ్డు పనులు వెంటనే ప్రారంభించాలి

**నంబులపూలకుంట, నవంబర్ 7, ప్రభాతవార్త:**



వరి నాటు వేస్తూ నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

కదిరి- రాయచోటీ ప్రధాన రహదారి గుంతలు పడి అధ్వానంగా ఉండి ప్రమాదానికి కారణం అవుతోందని సిపిఐ ఎమ్ఎల్ లిబరేషన్ డివిజన్ ఇన్‌చార్జ్ యాదల్ల రాజేశ్, ఏఐఎస్ఏ జిల్లా అధ్యక్షులు నరసింహ ఆధ్వర్యంలో మండల పరిధిలోని కమతంపల్లి వద్ద గుంతలు పడి నీరు నిలువ ఉన్న రోడ్డుపై వరి నాట్లు వేస్తూ మంగళవారం నిరసన తెలపడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నంబులపూలకుంటకు వెళ్ళాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొందని, ద్విచక్ర వాహనాలు, చిన్న చిన్నకార్లు పరిస్థితి అయితే వర్ణణాతీతమన్నారు. సంబంధిత అధికారులను ఇదే దారిలో నిత్యం ప్రయాణిస్తున్నా పట్టించుకోలేదని ఈ పరిస్థితి ఇదేవిధంగా ఉంటే భవిష్యత్తులో గుంతలు పడిన రోడ్డుపై వంట వార్పు పెట్టి దిగ్బంధం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎమ్ఎల్ లిబరేషన్ డివిజన్ ఇన్‌చార్జ్ యాదల్లరాజేష్, ఏఐఎస్ఏ జిల్లా అధ్యక్షులు నరసింహ, డివిజన్ కార్యదర్శి కిరణ్, గణేష్, నాగార్జున, సంతోష్, పవన్, మోహన్, వీర, రాజేష్, సోము, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో ప్రధానోపాధ్యాయుడికి గాయాలు

**నంబులపూలకుంట, నవంబర్ 7, ప్రభాతవార్త:**



చికిత్స పొందుతున్న ప్రధానోపాధ్యాయుడిని పరామర్శిస్తున్న విద్యాశాఖ అధికారులు

మండల పరిధిలోని తూర్పుపల్లి గ్రామానికి చెందిన ప్రధానోపాధ్యాయుడు మురళీకృష్ణకు మంగళవారం ద్విచక్రవాహనంలో వెళుతుండగా ప్రమాదానికి గురవ్వడం జరిగింది. వివరాలలోకి వెళితే ప్రధానపాధ్యాఉడు మురళీకృష్ణ తన ద్విచక్రవాహనంలో వెళ్తుండగా పాయకట్టు దగ్గర ఉన్న మలుపు వద్ద ప్రమాదానికి గురవ్వడం జరిగింది. ప్రధానోపాధ్యాయుడు మురళీకృష్ణ వెనుక వేరు వాహనంలో వస్తున్న ఉపాధ్యాయుల బృందం ఈ ప్రమాదాన్ని గమణించి తక్షణమే మండల విద్యాశాఖాధికారి బి.గోపాల్ నాయక్‌కు సమాచారం అందించి హుటాహుటిన 108 వాహనం ద్వారా కదిరి ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది. మండల విద్యాశాఖ అధికారి గోపాల్‌నాయక్, సుబ్బిరెడ్డిలు, వలస గంగాద్రి, ఆర్. రామాంజినేయులు, జయకుమార్‌నాయక్, తదితరులు ప్రమాదానికి గురైన మురళీకృష్ణతో పాటు ఉండి కుటుంబ సభ్యులు పరామర్శించి వైద్యుల సలహా మేరకు మెరుగైన చికిత్సనిమిత్తం 108 వాహనం ద్వారా అనంతపురంకు తరలించడ జరిగింది.

## రెండు వాహనాలు ఢీ - డ్రైవర్‌కు గాయాలు

**యాడికి, నవంబర్ 7 ప్రభాతవార్త**



ప్రమాదంలో గాయపడిన బొలెరో వాహన డ్రైవర్

మండలంలోని రాయలచెరువు గ్రామం సుంకులమ్మఆలయం డీజిల్ బంక్ సమీపంలో మంగళవారం రెండు వాహనాలు ఢీ కొనడంతో డ్రైవర్‌కు తీవ్రగాయాలయ్యాయి. వివరాల మేరకు తాడిపత్రి నుండి గుత్తి వైపుకు కంటైనర్ భారీ వాహనం వెళుతుండగా డీజిల్ బంక్ వద్ద డీజిల్ నింపుకుని బొలెరో వాహనం వెళుతుండగా ప్రమాదవశాత్తు రెండు వాహనాలు ఢీ కొన్నట్లు స్థానికులు తెలిపారు. బొలెరో డ్రైవర్ జమీన్‌కు గాయాలైనట్లు ప్రథమ చికిత్స అనంతరం ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు స్థానికులు పేర్కొన్నారు.

## ఛలో హైదరాబాద్‌ను విజయవంతం చేయండి



మాట్లాడుతున్న నాయకులు

**అనంతపురం అర్బన్, నవంబర్ 7 ప్రభాతవార్త**

మాదిగ ఉపకులాల విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలని తెలుగు యువత నాయకులు బంగినాగ పిలుపునిచ్చారు. మంగళవారం ఉపాధ్యాయ భవన్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ.. ఈ నెల 11న హైదరాబాద్‌లో సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాల్గొనే ఈ సభను విజయవంతం చేయాలన్నారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను చట్టబద్ధం కల్పించాలని, 76 సంవత్సరాల స్వాతంత్ర్య భారతదేశంలో ఎన్నో పార్టీలు మారాయని, ఎస్సీ వర్గీకరణతోనే ఎస్సీలకు న్యాయం జరుగుతుందని, ఈ సభకు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పేర్కొన్నారు.

## రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ టోర్నమెంట్‌కు సనప విద్యార్థులు ఎంపిక



రాష్ట్రషస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

**ఆత్మకూరు నవంబర్ 7 ప్రభాతవార్త**

స్కూల్ గేమ్స్‌లో భాగంగా బుక్కపట్నంలో జరిగిన షూటింగ్ బాల్ సెలెక్షన్ నందు సనప హైస్కూల్ విద్యార్థులు తరుణ్,నందకిషోర్ ఎంపికైనట్లు పిడి నాగరాజు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ టోర్నమెంట్‌లో అండర్-17లో నందకిషోర్, అండర్-19 లో తరుణ్ పాల్గొనుటకు ఎంపికైనట్లు తెలిపారు.రాష్ట్రస్థాయి పోటీలకు ఎన్నికైన విద్యార్థులను హెచ్,ఎం సుధా,ఉపాధ్యాయులు రమణారెడ్డి, ప్రభాకర్, రామ్మోహన్, హరిత,అనురాధ, కవిత,అరుణ, తదితరులు అభినందించారు.

## సిపిఐ నాయకుల అరెస్ట్

**ముదిగుబ్బ, నవంబర్ 7 ప్రభాతవార్త**



సిపిఐ నాయకులను అరెస్ట్ చేసిన పోలీసులు

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పర్యటన సందర్భంగా మంగళవారం ముదిగుబ్బ సిపిఐ నాయకులను ముందస్తుజాగ్రత్తగా హౌస్ అరెస్ట్ చేశారు. సిఎం పర్యటనను అడ్డుకుంటారన్న నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సిపిఐ నాయకులను ఎక్కడికక్కడే అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి చల్లా శ్రీనివాసులుతో పాటు ఆ పార్టీ మండల సహాయ కార్యదర్శి తిప్పయ్యను ప్రజానాట్యమండలి అధ్యక్షులు బాబును అరెస్ట్ చేసి వారికి పోలీసులు నోటీసులు అందచేశారు.

## గుండెపోటుతో వైసిపి నాయకుడు మృతి

**ముదిగుబ్బ, నవంబర్ 7 ప్రభాతవార్త**



మృతి చెందిన ఓబిరెడ్డి

ముదిగుబ్బ పట్టణానికి చెందిన బండల శివారెడ్డి కుమారుడు వైసిపి నాయకుడు ఓబిరెడ్డి (48) మంగళవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందాడు. అతనికి భార్య, కుమారుడు, కుమార్తె వుండగా గత ఏడాది కుమారుడు తన తోటలో ఉరి వేసుకుని మృతి చెందడం జరిగింది. ఏడాదిలోపే కుమారుడు, తండ్రి మృతి చెందడంతో ఆ కుటుంబం బోరున విలపించడం పలువురిని కంటతడి పెట్టించింది. కుమార్తె రోధన పలువురిని కలిచివేసింది. విషయం తెలుసుకున్న ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సోదరుడు కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి ముదిగుబ్బలోని ఓబిరెడ్డి నివాసానికి చేరుకుని మృతదేహంపై పూలమాల వేసి నివాళులను అర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఓబిరెడ్డి కుటుంబానికి అన్ని విధాల అండగా వుంటామని ఆయన భరోసా ఇచ్చారు.

## ప్రమాదానికి పొంచి ఉన్న బిల్లూరు ప్రధాన రహదారి



రోడ్డు మలుపు వద్ద ఏపుగా పెరిగిన చెట్లు

**అమడగూరు, నవంబర్ 7 ప్రభాతవార్త**

మండలంలోని కర్ణాటక సరిహద్దులోని అమడగూరు – బిల్లూరు ప్రధాన రహదారి ప్రమాదానికి పొంచి వుందని దీంతో రాకపోకలకు ఇబ్బందిగా మారిందని గ్రామస్తులు ఆవేదన వ ్యక ్తం చేశారు. ఈ సందర్భంగా వాహనదారులు మాట్లాడుతూ కర్ణాటక నుండి వచ్చి పోయే వాహనాలకు అమడగూరు ఎంపిడిఒ కార్యాలయం పక్కన వున్న రహదారి మలుపు వుండడంతో పాటు చెట్లు ఏపుగా పెరగడంతో వాహనదారులకు ఇబ్బందిగా మారి ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదాలు జరిగితే రోడ్డు పక్కన వున్న లోతుగా వున్న కాలువలో పడే ప్రమాదం వుందన్నారు. అధికారులు స్పందించి రోడ్డుకు ఇరువైపులా వున్న ముళ్లపొదలను తొలగించి వాహనాల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

## సిఎం సభకు తరలివెళ్లిన వైసిపి నాయకులు



తరలివెళుతున్న వైసిపి నాయకులు, కార్యకర్తలు

**అమడగూరు, నవంబర్ 7 ప్రభాతవార్త**

మండలంలోని వివిధ గ్రామాల నుండి పుట్టపర్తిలో జరిగిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బహిరంగసభకు మంగళవారం మండల వైసిపి నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక వాహనాల్లో భారీగా తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలో ఎంపిపి, జెడ్‌పిటిసి, సహకార బ్యాంకు అధ్యక్షులు, స్టోర్ డీలర్లు, వార్డు మెంబర్లు, వైకెపి వెలుగు సిబ్బంది, వైకెపి మహిళలు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, బూత్ కన్వీనర్లు, సచివాలయం కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు వున్నారు.

## అప్పుల బాధ తాళలేక డ్రైవర్ ఆత్మహత్య



మృతుడు మనోహర్

**శింగనమల, నవంబర్ 7 ప్రభాతవార్త**

మండల పరిధిలోని పోతురాజు కాలువ వద్ద బ్రిడ్జికి డ్రైవర్ ఏజి.మనోహర్(40) ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. శింగనమల పోలీసులు త ఎలిపిన వివరాల మేరకు అనంతపురం నగరంలోని సాయినగర్ 5వ క్రాస్‌లో నివాసం ఉంటున్న ఏజి మనోహర్ ఆటో నడుపుతూ జీవనం కొనసాగిస్తుండే వాడు. అతనికి భార్య నారాయణమ్మ, కుమారులు కుమార్ (16), నరేంద్ర(15) ఉన్నారు. అయితే ఈ నెల 5వ తేది ఇంటి నుంచి తన భర్త మనోహర్ ఇంటి ను ంచి బయటకు వచ్చినట్లు తిరిగి ఇంటికి రాలేదని, మంగళవారం 7వ తేది ఉదయం నా భర్త సెల్ నుంచి ఫోన్ చేసి ఇక్కడ ఒక వ్యక్తి ఉరివేసుకుని చనిపోయినట్లు అతని వద్ద ఈ సెల్‌ఫోన్ ఉన్నట్లు సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన వచ్చి మృతదేహాన్ని పరిశీలించి అది నా భర్తదే అని దృవీకరించినట్లు తెలిపింది. అనంతరం ఆమె పోలీసులతో మాట్లాడుతూ.. కుటుంబ పోషణ కొరకు 8 లక్షలు అప్పు చేసినట్లు, వాటిని తీర్చడానికి మార్గం లేక తీవ్రంగా మదన పడే వాడని, గతంలో రెండు మూడు సార్లు ఆత్మహత్య చేసుకుంటానని తనతో అన్నట్లు ఆమె తెలిపింది. అనంతరం ఏఎస్ఐ చితంబరప్ప మాట్లాడుతూ.. మనోహర్ మృతిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## నూతన వధువరులు నిండు నూరేళ్లు సుఖ సంతోషంగా జీవించాలి



రుద్రంపేట వైకాపా నాయకుడు ఆదినారాయణ నాయక్.

**అనంతపురం రూరల్,అక్టోబర్07ప్రభాతవార్త:**

అనంతపురం రూరల్ మండలం పరిధీలోని రుద్రంపేట పంచాయితీలో నివసించే ట్రేజరి రిటైర్డ్ జూనియర్ అసిస్టెంట్ రహంతుల్లా కుమారుడు గౌస్ బాషా వివాహానికి రుద్రంపేట వైకాపా నాయకుడు ఆదినారాయణ నాయక్,బిల్ కలెక్టర్ చంద్ర హజరై నూతన వదువరులు నిండు నూరేళ్ల సుఖ సంతోషాతో జీవించాలని ఆశీర్వదించి వారికి పెళ్లి కానుకను అందజేశారు.

నూతన వధువరులకు పెళ్లి కానుకను అందజేస్తున్న వైకాపా నాయకుడు ఆదినారాయణ నాయక్.

